క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక



పీటీ వెంకటాపూర్‌లో కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని పీటీ వెంకటాపూర్ గ్రామంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దుంబాల మహేందర్‌రెడ్డి కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టరు నర్సింహ్మాచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, రెడ్డమైన రవిందర్, నక్క రాములు, అంబు గోపీ, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

డ్రం సీడర్‌తో అధిక లాభాలు



అవగాహన కల్పిస్తున్న ఏఈఓ రాకేశ్

మద్దూరు(హుస్నాబాద్): డ్రంసీడర్‌తో పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడులు పొందొచ్చని ఏఈఓ రాకేశ్ అన్నారు. సోమవారం మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో డ్రంసీడర్‌తో వరిని విత్తే పద్ధతిని పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రంసీడర్‌తో వరి నాటులు వేస్తే 15 రోజుల ముందే పంట కోతకు వస్తుందన్నారు. కూలీల కొరత, పెట్టుబడి తగ్గిస్తుందన్నారు.

యాదవులు రాజకీయాల్లో రాణించాలి



ములుగు, గజ్వేల్, ఆర్‌అండ్‌ఆర్ కాలనీల యాదవ సంఘం నూతన కమిటీ

గజ్వేల్‌రూరల్: యాదవులంతా సంఘటితంగా ఉండి రాజకీయ రంగంలో రాణించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మామిండ్ల ఐలయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌యాదవ్‌లు పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని టీవైఆర్ గార్డెన్స్‌లో గజ్వేల్ మండల అధ్యక్షుడిగా కోనమైన కన్నాయాదవ్, ములుగు మండల అధ్యక్షుడిగా యాంజాల ఐలయ్యయాదవ్, ఆర్ అండ్‌ఆర్ కాలనీ నుంచి అధ్యక్షుడిగా కొమ్ము ఉమేష్‌యాదవ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాభారతంలో శ్రీకృష్ణుడికి ఉన్న ఘనమైన చరిత్ర యాదవకులానికే దక్కిందని, యాదవులంతా కలసి కట్టుగా ఉండి ఐక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల రాములు, బొల్లు రామయ్యయాదవ్, శ్రీగిరిపల్లి కన్నాయాదవ్, ముట్రాజ్‌పల్లి పెద్దగొల్లయాదయ్య, శీర్ల మల్లేశం, మనోహర్‌యాదవ్, ధర్మారెడ్డిపల్లి స్వామి యాదవ్, కోనమైన లక్ష్మయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న నాయకులు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని మెట్‌పల్లి స్టేజీ నుంచి కిష్టాపూర్ వరకు బీటీ రోడ్డుకు రూ.2.34 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఎంపీపీ ఉపాధ్యక్షుడు కీసరి పాపయ్య, పీఏసీఎస్ చైర్మన్ కనకరాజు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సర్పంచ్‌లు ఉమేష్ చంద్ర, కాల్వ ఎల్లయ్య పాల్గొన్నారు.

ఇంటింటికీ ఐదు మొక్కలు పెంచాలి



మొక్కలు నాటుతున్న ఆకుల రజిత

హుస్నాబాద్: ఇంటింటికీ ఐదు మొక్కలు నాటి పెంచాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. సోమవారం పట్టణంలోని 19వ వార్డులో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ప్రాణవాయువును అందించే మొక్కలను ప్రతి వార్డులో నాటి సంరక్షించాలన్నారు. వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, వార్డు కౌన్సిలర్ హరీశ్, సుప్రజలు పాల్గొన్నారు.

కట్టిన ఇళ్లు ఎప్పుడిస్తారు..!

హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్



మాట్లాడుతున్న ఈటెల రాజేందర్

హుస్నాబాద్: కట్టిన ఇండ్లను ఎప్పుడిస్తారని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. వరంగల్‌లో, హైదరాబాద్ సిటీలో కట్టించినట్లుగా ఇండ్లు కట్టిస్తానని కేసీఆర్ మాట ఇచ్చి నేటికి అమలుకు నోచుకోలేదని ఆయన విమర్శించారు. పట్టణ శివారులోని గార్డెన్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఈటల రాజేందర్ సమక్షంలో పలు పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. నేడు కట్టిన ఇండ్లను కూడా ఇవ్వకుండా కిటికీలు, తలుపులు ఎత్తుకుపోతున్నారన్నారు. వరంగల్ గడ్డపై మోదీ, అమిత్‌షా, నడ్డాలు కలిసి తనను రాష్ట్రంలో బీజేపీని గెలిపించాలని కోరారని గుర్తుచేశారు. తనకు కేసీఆర్ ఓటమి కనిపిస్తుందన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ హామీ ఇవ్వకున్నా రామగుండం ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ, టెక్స్‌టైల్ పార్కులను ఇచ్చారన్నారు. కేసీఆర్ మాత్రం షుగర్ ఫ్యాక్టరిని తెరిపిస్తానని ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే డబుల్ బెడ్రూం ఇళ్లు, ఒకే ఇంట్లో ఇద్దరు ముసలివారు ఉన్నా కూడా పెన్షన్‌ను మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే భిక్షపతి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాంచక్రవర్తి, సెంట్రల్ ఫిలీం సెన్సార్ బోర్డు మెంబర్ తిరుమల, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన పార్టీల నాయకులు



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న చాట్లపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు

గజ్వేల్: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(టీఎస్‌ఎఫ్‌డీసీ) చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. వర్గల్ మండలం శాకారం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, సీఎం మినీ క్యాంపు కార్యాలయంలో ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో బీఆర్‌ఎస్‌లోకి భారీగా వలసలు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌కు ఉన్న ప్రజాదరణను చూసి ప్రతిపక్షాలకు మింగుడు పండటం లేదన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వర్గల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సహకార సంఘం చైర్మన్ రామక్రిష్టారెడ్డి, శాకారం సర్పంచ్ ప్రభాకర్ పాల్గొన్నారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): చాట్లపల్లి గ్రామంలో దళిత కుటుంబాలన్నీ సోమవారం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ నరేష్‌గుప్తా, కొండపోచమ్మ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారందరికీ మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో దళితబంధు ప్రవేశపెట్టారన్నారు. దళిత కుటుంబాలు మొత్తం బీఆర్‌ఎస్‌లో చేరడం అభినందనీయమన్నారు. అనంతరం సర్పంచ్ నరేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కావ్యదర్గయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్, ఉపసర్పంచ్ ఆజాం, దేశిరెడ్డి, ఆంజనేయులు, ఖదీర్, లింగం, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు బాధాకరం

సిద్దిపేటఅర్బన్: కమ్యూనిస్టులపై మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు బాధాకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన సభలో మంత్రి హరీశ్‌రావు కమ్యూనిస్టులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సీపీఐ, సీపీఎం నాయకులు వేర్వేరుగా విలేకరుల సమావేశం నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీలకు కార్యకర్తలు లేరనే విషయాన్ని గుండెపై చేయి వేసుకొని చెప్తారా అని మంత్రి హరీశ్‌రావును ప్రశ్నించారు. కమ్యూనిస్టులకు కార్యకర్తలు, మనుషులు లేకుంటే మునుగోడు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలిచేదా? ఈ విషయంలో మంత్రి ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలస్వామి, శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు రవికుమార్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, శంకర్ పాల్గొన్నారు.

హరీశ్ రావును కలిసిన స్క్రాప్ అసోసియేషన్ కార్యవర్గం



ఓల్డ్ స్క్రాప్ అసోసియేషన్ సభ్యులతో మంత్రి హరీశ్‌రావు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట జిల్లా ఓల్డ్ స్క్రాప్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సోమవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గ సభ్యులను మంత్రి హరీష్ రావు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్క్రాప్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కంతుల రమేశ్ అసోసియేషన్ భవన నిర్మాణ స్థలం మంజూరు చేయాలని మంత్రితో విన్నవించారు.

ఉమ్మడి పౌరస్మృతితోనే సమన్యాయం

యూసీసీ అమలు చేయాలంటూ జిల్లా కేంద్రంలో ర్యాలీ



ర్యాలీ చేస్తున్న బీజేపీ నాయకులు, విద్యార్థులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): దేశంలో ప్రతి ఒక్కరికీ వర్తించేలా ఉమ్మడి చట్టాలు ఉండాల్సిందేనని ఉమ్మడి పౌరస్మృతితోనే ప్రజలందరికీ సమన్యాయం కలుగుతుందని భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి అన్నారు. యూనిఫామ్ సివిల్ కోడ్‌కు మద్దతుగా సోమవారం సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, వివేకానంద చౌరస్తా, గాంధీ చౌరస్తా, సుభాష్ రోడ్డు మీదుగా పాత బస్టాండ్ నుంచి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భారతీయులందరూ ఒకటేనని, అందరికీ ఒకే చట్టం ఉండాలన్నారు. వ్యక్తిగత చట్టాల స్థానంలో 44వ అధికరణ రూపంలో ఉమ్మడి పౌరస్మృతిని ప్రజలు, ప్రభుత్వాలు సాధించుకోవాలని ఆదేశ సూత్రాల్లో ప్రస్తావించారని గుర్తు చేశారు. సామాజిక పురోగతికి అభ్యుదయానికి మత చట్టాలను సంస్కరించడం తప్పనిసరని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్పష్టం చేశారని గుర్తు చేశారు. జన్ సమాధన్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ రావు, వంగ రామచంద్రా రెడ్డి, పత్రి శ్రీనివాస్, ఉపేందర్ రావు, ఉడుత మల్లేశం, వేణు గోపాల్, శివకుమార్, బోగి శ్రీనివాస్, నర్సింహారెడ్డి, నరేష్, అరుణ, సుగుణ, వెంకట్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతకు తిలోదకాలు



ప్రజ్ఞాపూర్‌లో మాట్లాడుతున్న సర్దార్‌ఖాన్

గజ్వేల్‌రూరల్: అభివృద్ధి పనుల్లో నాణ్యతకు తిలోదకాలిస్తూ గజ్వేల్‌ను ఆదర్శంగా నిలుపుతున్నామని బీఆర్‌ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్ విమర్శించారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షాలకే ఐవోసీ(ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్) భవనంలో లీకేజీలు ఏర్పడి వర్షపు నీరు కారడం ఇందుకు నిదర్శనమన్నారు. గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో సైతం నాణ్యత లేదని, మాస్టర్ ప్లాన్ ఊసే లేకుండా పోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, సుదర్శన్, వెంకటయ్య, పవన్, దుర్గిరాజు, గణేష్, సమీర్, మీర్జా జమీర్‌బేగ్, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



నిరసనలో పాల్గొన్న సీపీఐ, సీపీఎం నాయకులు

సిద్దిపేటకమాన్: మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అత్యాచారం, హత్య ఘటనలకు కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి అన్నారు. సిద్దిపేట అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళలపై అత్యాచారం చేసి, హత్య చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్, శంకర్, బన్సీలాల్, మధు, భిక్షపతి, సీపీఎం నాయకులు శశిధర్, గోపాలస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి



వర్గల్ చౌరస్తాలో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

వర్గల్(గజ్వేల్): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్ పేర్కొన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ సైకిల్‌యాత్ర సోమవారం వర్గల్ చేరిన సందర్భంగా వారు మాట్లాడారు. అనేక పాఠశాలల్లో మూత్రశాలలు, తాగునీటి వసతి కొరవడిందని, ఉపాధ్యాయుల కొరత నెలకొందన్నారు. తక్షణమే ప్రభుత్వం పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. కొండం సంజీవ్, ఆముదాల రంజిత్‌రెడ్డి, నాచారం శేఖర్, సంతోశ్, భరత్, ప్రశాంత్, మధు, ప్రవీణ్ పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: గజ్వేల్‌లోని జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరవింద్, ప్రశాంత్‌లు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్‌యాత్ర సోమవారం గజ్వేల్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని బాలుర, బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, బండ్ల స్వామి, సుధాకర్, యాదగిరి, శ్రీను, రంగారెడ్డిలు స్వాగతం పలకగా, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సంజీవ్, రంజిత్‌రెడ్డి, శేఖర్, సంతోష్, భరత్, పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



మర్కూక్‌లో స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేస్తున్న కర్ణాకర్‌రెడ్డి తదితరులు

గజ్వేల్: రాష్ట్ర మంత్రి కేటీఆర్ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(టీఎస్‌ఎఫ్‌డీసీ) చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు కొనియాడారు. పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు జరిగాయి. మర్కూక్ మండల అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కస్తుర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థినిలకు స్పోర్ట్స్ దుస్తులు, పాఠశాలకు సీసీ కెమెరాలు అందజేశారు.

చేర్యాలలో..

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకుగారి స్వరూపరాణి శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎం నాగేశ్వర్ రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు నరేందర్, పచ్చిమడ్ల సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి**

నంగునూరు(సిద్దిపేట): పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు మంగళవారం స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని రాజగోపాల్‌పేట పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్‌లో మిగిలిన సీట్ల వివరాలతో నోటీస్ బోర్డులో ఉంచామని పేర్కొన్నారు. కౌన్సెలింగ్‌లో పాల్గొనే విద్యార్థులు గురువారం వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

◆ **నేడు గజ్వేల్‌లో 5కే రన్**

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం 5కే రన్‌నిర్వహిస్తున్నట్లు ఏసీపీ రమేశ్ పిలుపునిచ్చారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 6న సిద్దిపేటలోని రంగనాయక్ సాగర్ ప్రాజెక్టుపై హాఫ్ మారథాన్ రన్‌ను నిర్వహించనున్నట్లు చెప్పారు.

◆ **రైతు బీమా సద్వినియోగించుకోవాలి**

కొమురవెల్లి(సిద్దిపేట): రైతు బీమాను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నరేశ్ అన్నారు. సోమవారం మర్రిముచ్చాల రైతు వేదికలో నూతనంగా పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతుల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023, జూన్ 18 వరకు పట్టాదారు పాస్‌బుక్ కలిగిన రైతులు రైతుబీమాకు నమోదు చేసుకోవాలన్నారు.

◆ **ఉచిత కుట్టుమిషన్ శిక్షణ**

సిద్దిపేటరూరల్: మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు జక్కాపూర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బాలక్రిష్ణ అన్నారు. సోమవారం జక్కాపూర్ గ్రామంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్శ రాములు, ఎంపీటీసీ భానుచందర్, ఉపసర్పంచ్ కనకాంభరం, బాల్‌రెడ్డి, ఏపీఎం ధర్మసాగర్ తదితరులు పాల్గొన్నారు.

◆ **సమ్మె విరమణ**

సిద్దిపేటకమాన్: ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు సమ్మె విరమించారు. వీరికి మద్దతు తెలిపిన సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, అద్దె బస్సు డ్రైవర్స్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చొప్పరి రవి కుమార్ మాట్లాడుతూ.. యాజమాన్యంతో జరిపిన చర్చలు సఫలం కావడం, వేతనాలు పెంచడంతో సమ్మెను విరమించినట్లు తెలిపారు. అద్దె బస్సు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఖలీల్, సహాయ కార్యదర్శి లింగం, కుమార్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ **భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి**

మర్కూక్(గజ్వేల్): బాల్యంలోనే భవిష్యత్‌కు విద్యార్థులు బాటలు వేసుకోవాలని ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మరాంచంద్రం అన్నారు. సోమవారం మర్కూక్‌లోని కస్తుర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు దుస్తులు అందజేశారు. పాఠశాలలో సీసీ కెమెరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మీ, బీసీ సెల్ మండలాధ్యక్షుడు కనకయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కరుణకర్‌రెడ్డి, ఎంపీటీసీ కృష్ణయాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ **కలెక్టర్‌ను కలిసిన ఏసీపీ సురేందర్‌రెడ్డి**

సిద్దిపేటరూరల్: నూతనంగా సిద్దిపేటకు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన ఏసీపీ సురేందర్‌రెడ్డి సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఏసీపీ సురేందర్‌రెడ్డి మొక్కను అందించారు.

◆ **ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి**

నంగునూరు(సిద్దిపేట): ప్రతీ ఒక్కరు, పశువుల కోసం ఏర్పాటు చేసిన హాస్టళ్లలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని వెటర్నరీ ఏడీలు డాక్టర్ రవి కుమార్, సత్యప్రసాద్‌రెడ్డి, రామ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గట్లమల్యాలలో పశువుల హాస్టల్‌లో వంద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల ఉపాధ్యక్షుడు తిప్పని రమేశ్, వెటర్నరీ అసిస్టెంట్ నరేశ్, పంచాయతీ కార్యదర్శి లలిత, టీఏ నాగార్జున, యాదగిరి, సంపత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

◆ **కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షుడిగా రాజు**

తొగుట(దుబ్బాక): మండలంలోని అల్వాల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నిరుడి రాజు ఎన్నికయ్యారు. మండల పార్టీ అధ్యక్షుడు మద్దెల రాజేశం ఆధ్వర్యంలో సోమవారం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా పిప్పరమోయిన నర్సింలు, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండీ నిజాముద్దీన్‌ను ఎన్నుకున్నారు.

◆ **పరామర్శ**

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని చిన్న కిష్టాపూర్‌లో కాంగ్రెస్ కార్యకర్త ఎర్ర కొండయ్య సోమవారం మృతి చెందాడు. దీంతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓ దార్చాడు.

దుబ్బాకరూరల్: మండలంలోని చీకోడ్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు సంఘం ప్రభాకర్ తండ్రి రాజయ్య కిడ్నీలో రాళ్లు రావడంతో రాజన్నసిరిసిల్లా జిల్లా ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో సర్జరి చేశారు. విషయం తెలుసుకున్న దుబ్బాక జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు.

◆ **హరితహారం విజయవంతం చేయాలి**

మద్దూరు(హుస్నాబాద్): ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి హరితహారాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. సోమవారం రేబర్తి గ్రామంలోని నర్సరీని ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఖాజా మొయిద్దీన్, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్‌లు ఉన్నారు.

◆ **ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయండి**

దుబ్బాక: దివ్యాంగుల సమస్యలు స్వేచ్ఛగా చెప్పుకోవడానికి ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయాలని సిద్దిపేట దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం జిల్లా అధ్యక్షుడు కెమ్మసారం అశోక్ సోమవారం దుబ్బాకలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.

◆ **మహిళల ఆరోగ్యం కోసం రుతుప్రేమ**

సిద్దిపేటజోన్: మహిళల ఆరోగ్యం కోసం రుతుప్రేమ చేపట్టినట్లు మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్స్ పేర్కొన్నారు. సోమవారం 25 వార్డులో రుతుప్రేమ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాంతి, కౌన్సిలర్ యోగి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వనిత, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **ఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి కార్యవర్గం ఎన్నిక**

గజ్వేల్: ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి గజ్వేల్ నియోజకవర్గ శాఖ కార్యవర్గాన్ని సోమవారం గజ్వేల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బచ్చలి బాబు, ఉపాధ్యక్షుడిగా పిల్లుట్ల నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా దుంపల సత్యలింగం, కోశాధికారిగా బైరి రవి, కార్యదర్శిగా దర్శనం మల్లేశం, కార్యవర్గ సభ్యుడిగా సాయిలు, చంటి, కాశి, లింగం, కుమార్, వెంకటి, భిక్షపతిలను ఎన్నుకున్నారు.

◆ **చినుకు పడితే చిత్తడే**

దుబ్బాక: దుబ్బాక నుంచి చెల్లాపూర్ వెళ్లేప్రధాన మార్గంలో అధికారులు మల్లన్న సాగర్ నీళ్ల వెళ్లడానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన రోడ్డు వేయకపోవడంతో అటువైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లు చిత్తడిగా మారాయి. అధికారులు స్పందించి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరుతున్నారు.

◆ **జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

జగదేవ్‌పూర్(గజ్వేల్): పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేపడుతున్నారు. సోమవారం పారిశుద్ధ్య కార్మికులు జగదేవ్‌పూర్‌లో భిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం మండలాధ్యక్షుడు బాలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

తొగుట(దుబ్బాక): పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాయలం ముందు కార్మికుల దీక్షలకు ఆయన మద్దతు తెలిపారు.

◆ **అరుణాచలానికి ప్రత్యేక సర్వీస్**

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ నుంచి అరుణాచలం దేవస్థానం వరకు ప్రత్యేక బస్సును నడిపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జీపీపీ(గజ్వేల్–ప్రజ్ఞాపూర్) ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తమిళనాడులోని అరుణాచలం గిరి ప్రదక్షిణ చేయాలనుకున్న భక్తులకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ల ఆదేశాల మేరకు ప్రత్యేక బస్సును నడిపించనున్నట్లు పేర్కొన్నారు. పౌర్ణమికి అరుణాచల గిరి ప్రదక్షిణకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం మూడ్రోజుల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించారు. మరిన్ని వివరాలకు 9959226270, 6309642866 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

◆ **నూతన కార్యవర్గానికి సన్మానం**

దుబ్బాక: ఇటీవల నూతనంగా ఎన్నికైనా టీఎన్‌జీఓ జిల్లా కార్యవర్గాన్ని సోమవారం మెదక్ పార్లమెంట్ సభ్యుడు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ నూతన జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రంరెడ్డి, సహ అధ్యక్షుడు నిమ్మ సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు లింగంపల్లి మురళి, దుబ్బాక తాలూక అధ్యక్షుడు రఘురామకృష్ణ, కార్యదర్శి వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

◆ **ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుదాం**

సిద్దిపేటజోన్: నడకతో చెత్త ఏరుదాం కార్యక్రమంలో విశేష స్పందన వస్తోంది ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుదామని మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్మన్ కనకరాజు పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం జరిగింది. గత కొన్నిరోజులుగా పట్టణంలో మంత్రి హరిశ్ రావు సూచనల మేరకు వార్డులో చెత్త సేకరణ కోసం బల్దియా యంత్రాంగం పాదయాత్ర చేస్తున్న క్రమంలో మంచి ఫలితాలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, కౌన్సిలర్లు వంగ రేణుక, కొండం కవిత, పూర్ణిమ, బాల్ లక్ష్మీ కవిత, కవిత, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు